క్లుప్తంగా

ఘనంగా మద్దెలేశ్వరి బండారు ఉత్సవం



అమరచింత: పద్మశాలీల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న మద్దెలేశ్వరి మాత బండారు ఉత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం మధ్యాహ్నం మొదటి బోనాన్ని అమ్మవారికి సమర్పిస్తామని ఆ సంఘం నూతన అధ్యక్షుడు మహంకాళీ విష్ణు తెలిపారు. మంగళవారం రెండో బోనంతో మద్దెలేశ్వరి మాత జాతర ఉత్సవాలు ముగుస్తాయన్నారు. శ్రావణ మాసం ముగింపు రోజుల్లో ప్రతి సంవత్సరం మద్దెలేశ్వరి జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు దేవరకొండ లచ్చన్న, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభాకర్, పారుపల్లి సత్యన్న, ఎంకంపల్లి శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలో విద్యార్థి ప్రతిభ



పెబ్బేరు: కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో జిమ్మీ జియాగ్రి స్పోర్ట్స్ హబ్బో ఆధ్వర్యంలో జరిగిన రెండో సౌత్ ఇండియా కరాటే ఫెడరేషన్ చాంపియన్‌షిప్ పోటీలో ఆదివారం పెబ్బేరు విద్యార్థి చందన ప్రతిభ కనబర్చారు. ఈ నెల 8, 9, 10వ తేదీల్లో నిర్వహించిన ఈ పోటీలో బాలికల విభాగంలో పాల్గొన్న చందన బ్రౌన్స్ మెడల్ సాధించిందని సుమన్ షోటోఖాన్ అకాడమీ మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు. గెలుపొందిన విద్యార్థిని తెలంగాణ కియో రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రామస్వామి, వనపర్తి జిల్లా కియో ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌నబీ ప్రత్యేకంగా అభినందించారు.

మరుగుదొడ్లకు మరమ్మతు చేయండి



వీపనగండ్ల: మండల కేంద్రంలోని బాలుర బీసీ హస్టల్‌లో మరుగుదొడ్ల వసతులు సరిగా లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. హస్టల్ ఆవరణలో సరిపడా బాత్రూమ్‌లు నిర్మించినా.. వాటికి డోర్లు అమర్చక పోవడంతో వాటిని వినియోగించ లేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. పలువురు అధికారులు హస్టల్‌ను సందర్శించి వసతులను మెరుగుపరుస్తామని చెప్పినా కార్యరూపం దాల్చడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వసతులను మెరుగుపర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఒత్తిడి పెంచాలి

కొల్లాపూర్: ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం కేంద్రంపై కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి పెంచాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావుకు వారు వినతిపత్రం అందజేశారు. పార్టీ దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాముయాదవ్, గాదెల సుధారాణి, ఎమ్మార్పీఎస్ నాయకులు సులిగిరి శ్రీనివాసులు, సంపంగి మద్దిలేటి, కొండూరు రాములు తదితరులున్నారు.

హిందూ మతంపై దుష్ప్రచారం తగదు



కొల్లాపూర్: హిందూ మతంపై దుష్ప్రచారాలను మానుకోవాలని ధర్మ జాగరణ్ విభాగ్ ప్రముఖ్ లక్ష్మీకాంతరెడ్డి సూచించారు. ఆదివారం పట్టణంలోని మాధవస్వామి దేవాలయంలో ధర్మజాగరణ్ కొల్లాపూర్ శాఖ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని బేడ బుడగజంగాల కులస్తులకు దేవుళ్ల చిత్రపటాలు, పూజా సామగ్రి అందజేశారు. ఆర్థిక పరమైన అంశాలను, అనారోగ్య సమస్యలను ఆసరాగా చేసుకొని కొందరు మత మార్పిడిలకు పాల్పడటం సరికాదన్నారు. కార్యక్రమంలో ధర్మ జాగరణ్ కార్యకర్తలు రఘుపతి, శివలీల, భజరంగ్‌దళ్ నాయకులు సుంకరి పురేందర్, లక్ష్మణ్, కురుమూర్తి తదితరులున్నారు.

రోడ్ల మరమ్మతుపై పట్టింపు ఏది?



కొత్తపల్లిలో రోడ్డుపై గుంతలో నిలిచిన వర్షపు నీరు



మదనాపురం రైల్వేగేటు వద్ద..

- గుంతలమయమైన ఆర్‌అండ్‌బీ రోడ్డు
- వర్షపు నీరు నిలవడంతో పొంచి ఉన్న ప్రమాదం

మదనాపురం: మండలంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదం పొంచి ఉంది. వనపర్తి, ఆత్మకూర్ ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడినా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం సమీపంలోని రైల్వే గేట్ వద్ద గుంత ఏర్పడి వర్షపు నీరు నిలిచింది. ఊక చెట్టు వాగు సమీపంలో నడి రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. కొత్తపల్లి కూడలిలో బస్టాండు వద్ద నడిరోడ్డుపై గుంతలు ఏర్పడడం వల్ల వర్షపు నీరు వచ్చి చేరడంతో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు వాటిని గుర్తించక కింద పడుతున్నారు. ప్రతిరోజు ఆత్మకూర్, కొత్తకోట తదితర ప్రాంతాలకు వందల సంఖ్యలో ఆటోలు, ద్విచక్ర వా హనాలు ఈ రోడ్డుపైనే వెళ్తుంటాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

తెల్లరాళ్లపల్లితండాలో గంప జాతర



గంప జాతరకు ర్యాలీగా వెళ్తున్న గిరిజనులు

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో గంప జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతమ్మ ఆధ్వర్యంలో గిరిజనులు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తండావాసులతో కలిసి తండా సమీపంలోని పంట పొలాలకు వెళ్లి వంటలు చేసుకొని ప్రత్యేక పూజలు అనంతరం వన భోజనాలు చేశారు. భోజనాల అనంతరం మళ్లీ ర్యాలీగా తండాకు చేరుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమ్‌నాథ్‌నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు బాల్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ బిల్యానాయక్, ఉప సర్పంచ్ బుజ్జమ్మ, గ్రామ సంఘం నాయకురాలు చిట్టెమ్మ, కిషన్‌నాయక్, బాలునాయక్, సోమ్లానాయక్, భాస్కర్‌నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తిరెడ్డిపల్లిని కోడేరులోనే కొనసాగించాలి

కోడేరు: ముత్తిరెడ్డిపల్లి గ్రామాన్ని కోడేరు మండలంలోనే కొనసాగించాలని గ్రామస్తులు నిరహార దీక్ష చేపట్టారు. ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎలేని సుధాకర్‌రావు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తిరెడ్డిపల్లిని ఏదుల మండలంలో కలపడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. గ్రామాన్ని ఏదుల మండలంలో కలిపేందుకు తీసుకుంటున్న చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హన్మంతు, రవికుమార్, బాబు, శరత్‌చంద్రారెడ్డి, నిరంజన్‌గౌడ్, చంద్రమౌళిచారి, రాములు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని అమ్మపల్లితండాలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాన్ని తండావాసులు అంగరంగా వైభవంగా నిర్వహించారు. తండాలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, తండావాసుల బంధువులతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది. వేదపండితులు విశేష పూజలు జరిపించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. తండాలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మేఘారెడ్డికి తండావాసులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, వైస్‌ఎంపీపీ రఘుప్రసాద్, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి, గట్లఖానాపూర్ ఎంపీటీసీ దామోదర్, పీఏసీఎస్ డైరెక్టర్ గొని వెంకటేశ్వర్‌రెడ్డి, ఐ.సత్యారెడ్డి, వార్డు సభ్యులు మన్నెమ్మ, రాములునాయక్, బాల్యానాయక్, ఊదేనాయక్, లక్ష్మణ్‌నాయక్, శివయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాఘవేంద్ర, సుదర్శన్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తో సంక్షేమ ఫలాలు

గోపాల్‌పేట: బీఆర్‌ఎస్ చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి గులాబీ పార్టీలో చేరుతున్నారని మండల రైతుబంధు కోఆర్డినేటర్ తిరుపతియాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని చాకల్‌పల్లికి చెందిన 36 మంది ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. తొందరలోనే మరింతమంది ఇతర పార్టీలకు చెందిన వారు పార్టీలో చేరబోతున్నారని ప్రకటించారు. ఆయనతో పాటు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోదండం, నాయకులు ఉన్నారు.

నేడు బీఆర్‌ఎస్ మండల పార్టీ సమావేశం

పాన్‌గల్: ఈనెల 16వ తేదీన కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు జన సమీకరణపై సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాముయాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కుక్కల బెడద నివారించాలి



పెబ్బేరు రూరల్: వనపర్తి పట్టణ కేంద్రంలోని సాయినగర్ కాలనీ రామాలయం వెనుక కుక్కలు ఎక్కువగా సంచరిస్తుడంతో కాలనీవాసులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుక్కల సంచారం ఎక్కువ కావడంతో చిన్నారులను ఒంటరిగా బయటికి పంపించాలంటే తల్లిదండ్రులు బయాందోళనకు గురవుతున్నారు. కాలనీలో కుక్కల బెడద రోజురోజుకూ ఎక్కువై పోతుందని, ద్విచక్ర వాహనదారులను వెంబడి భయాందోళనకు గురి చేస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలు కాలనీలలో సంచరించకుండా.. పట్టణానికి దూరంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత

వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలో స్వర్గీయ ఆవుల సవరమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పెబ్బేరు జట్టు విజేతగా నిలువగా.. ద్వితీయ స్థానంలో వీపనగండ్ల నిలిచింది. విజేతలకు ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఆవుల భాస్కర్, రాము, లాల్, తిరుపతి, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌ను గద్దె దింపే వరకు పోరాటం



వనపర్తిలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో ఎంపీపీ మేఘారెడ్డి

వనపర్తి: పదేళ్లుగా దగాపడిన తెలంగాణలో న్యాయం కోసం కలిసి పోరాడుదాం తరలిరండి అని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నందిహిల్స్‌లోని తన నివాసంలో పెద్దమందడి మండలంలోని మనిగిళ్లకు చెందిన సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమీప భవిష్యత్తులో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి చేరికలు ప్రారంభమవుతాయని, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అధికార పార్టీ నాయకులే బాగుపడ్డారని, పేదలకు సరైన న్యాయం దొరకటం లేదని ఆరోపించారు. పేదలు నిరుపేదలుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సత్యారెడ్డి, మనిగిళ్ల నాయకులు వెంకటయ్య, తిరుపతిరెడ్డి, శివ, వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళి

జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద తెలంగాణ పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎంపీపీ మేఘారెడ్డి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ

పాన్‌గల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నట్లు టీపీసీసీ సభ్యుడు సీఆర్ జగదీశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం మండలంలోని దొండాయిపల్లికి చెందిన రామకృష్ణ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నేతలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు, పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఇంట్లో ఇద్దరికి రూ.4 వేల చొప్పున పింఛన్, ఎస్సీ, ఎస్టీలకు అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ. 12 లక్షలు, ఇంటి నిర్మాణానికి రూ.6లక్షలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గడప, గడపకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో రాముయాదవ్, ఖాదర్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్, స్వామి, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్‌లో..

కేసు నమోదు

గోపాల్‌పేట: పాత కక్షలు మనసులో పెట్టుకుని వ్యక్తిపై దాడికి పాల్పడిన నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో అనంతపురం గ్రామానికి చెందిన దవడ పర్వతాలు పొలం దగ్గరికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన కాటమోని బాల్‌రాజు పాత కక్షలు మనసులో పెట్టుకుని దవడ పర్వతాలుపై దాడి చేసి చేతులతో కొట్టడంతో పాటు చంపుతానని బెదిరించాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు బీజేపీ నిరసన దీక్ష

కొల్లాపూర్: పట్టణంలో మామిడి మార్కెట్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు సోమవారం 48 గంటల పాటు నిరసన దీక్ష చేపట్టనున్నట్లు అసెంబ్లీ కన్వీనర్ మేకల శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొల్లాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దీక్ష నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. మామిడి రైతులు దీక్షకు హాజరుకావాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం



మనిగిళ్లలో ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మనిగిళ్లకు చెందిన మంద మన్నెమ్మ(55) ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మేఘారెడ్డి రూ.5వేలు స్థానిక కాంగ్రెస్ నాయకులకు పంపించారు. ఆ నగదును ఆదివారం కాంగ్రెస్ నాయకులు భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, రాఘవేంద్ర, వడ్డె వెంకటేష్, శివయాదవ్, రాముయాదవ్, బాలపీరు, కృష్ణయ్య, రత్నయ్య, శేఖర్ ఉన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని జానంపేటకు చెందిన ఈరపాగ ఈరమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. మండల మేఘారెడ్డి యువసేన ఆధ్వర్యంలో తూడి మేఘారెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రూ.5 వేలు పంపించడంతో యువసేన సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నాగౌడ్, ఆశన్న, శ్రీహరిరాజు, గంధం రంజిత్‌కుమార్, గంధం సునీల్, నాయకులు ఎండీ ఉమర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురంలో..

మండల కేంద్రానికి చెందిన గుమ్మడం కిష్టమ్మ అనారోగ్యంతో వారం క్రితం మృతి చెందారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌కుమార్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో కిష్టమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్, సింగిల్‌విండో చైర్మన్ జగన్నాథనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి, మహేష్‌గౌడ్, నాయకులు కురుమయ్య, శివ, వెంకటేష్, శ్రీనివాసులు, జలీల్, సయ్యద్, చంద్రయ్య, వెంకటేష్‌నాయుడు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి



కొత్తకోటలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

వనపర్తి టౌన్: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాలు మరువలేనివని గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో, టీజేఏసీ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని వేరువేరుగా నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీనివాసులు, చెన్నయ్య, ఆర్‌వీ వెంకటేష్, సుదర్శన చారి, కవి డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, ఇటిక్యాల బండలయ్య, మండ్ల దేవన్న నాయుడు, గంధం నాగరాజు, నాయకులు పరమేశ్వరాచారి, సత్యనారాయణ చారి, మాధవచారి, వెంకటస్వామి, నరసింహ, కృపాకర్ పాల్గొన్నారు.

కొత్తకోట: రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి తెంగాణ గడ్డ మీద భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటంలో పాల్గొని దొరలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో రాచాల వెంకటేష్, భవాని బాలరాజు, పేరూరు బాలరాజు, ఆంజనేయులు, రవి, మహేష్, మన్నెం, నాగరాజు, చంద్రయ్య, రవికుమార్, అంజనమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ పోరాటం గొప్పదని, నేటి తరం మహిళలు ఆమె పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ అన్నారు. ఆదివారం మండలంలోని కేతేపల్లిలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని బుసిరెడ్డిపల్లిలో సీఐటీయూ జిల్లా నాయకుడు రాము ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిన్ననారాయణ, సంతోష్, కుర్మయ్య, వెంకటస్వామి, మద్దిలేటి, బొక్కలమ్మ, చెన్నయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలో రజకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెబ్బేరులో..

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని రజక సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్‌గౌడ్, విజవర్ధన్‌రెడ్డి, రాములు యాదవ్, గోనెల సహదేవుడు, జగదీశ్వర్‌రెడ్డి, సునీల్, యుగంధర్‌రెడ్డి, చంద్రశేఖర్, నరసింహ, శ్రీకాంత్, సురన్న తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో ఐలమ్మ చిత్రపటానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, గోపి, వెంకటస్వామి, ఆంజనేయులు, కురుమయ్య, భూషన్న, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో యువత లక్ష్య సాధనలో ముందుకు సాగలని రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డ్రైవర్ శ్రీను, సవరన్న అన్నారు. ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోరి శ్రీనివాస్, వెంకటేష్, సత్యందర్ పాల్గొన్నారు.



పెబ్బేరులో..



కేతేపల్లిలో..



వనపర్తిలో..

కురువ, యాదవుల అభ్యున్నతే ధ్యేయం



పెద్దకొత్తపల్లిలో గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి: కురువ యాదవుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా 18 యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కొక్క యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలును అందజేస్తున్నామన్నారు. ఈ నెల 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిస్తారని ఈ పథకంతో పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజల సాగునీరు, తాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రేణుకానాగరాజు, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి యాదవ్, విండో అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రాము యాదవ్, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, వెంకటేశ్వర్‌రావు, గణేష్ రావు, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కురుమయ్య, నాగరాజు, సుగుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

పెంట్లవెల్లి: మండల కేంద్రంలని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహిస్తునట్లు తహసీల్దార్ జమీల్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.